## జాతకం

# నా మానసిక స్థితి మెరుగవుతుందా?

పేరు: యం.రాజు
పుట్టినతేదీ: 08-01-1975
సమయం: రాత్రి 12 గం॥ 30 ని॥
జన్మస్థలం: హుజూరాబాద్, కరీంనగర్ జిల్లా
ప్రశ్న: నమస్తే మేడమ్, నా మానసిక ఆరోగ్యానికి జీవితాంతం మందులు వాడాలన్నారు సైకియాట్రిస్టు. గత 10 సంవత్సరాలుగా వాడుతున్నాను. అయినా తగ్గడం లేదు. నిరాశతో మీకు ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. దయచేసి జ్యోతిష్యం ద్వారా నా మానసిక ఆనారోగ్యానికి ఏమైనా పరిహారాలు ఉన్నాయా? ఉంటే దయచేసి తెలియజేయండి.

– యం.రాజు, హుజూరాబాద్

మీకు మానసిక అనారోగ్యం బుధ మహాదశ, చంద్ర అంతర్దశలో మొదలయ్యింది. ఆ చంద్రుడు గురుడు నక్షత్రం విశాఖలో వున్నారు. గురుడు మీకు బాధకుడు. చంద్రుడు మనఃకారకుడు. కావున మానసిక అనారోగ్యం మొదలయ్యింది. అయితే ప్రస్తుతం శని అంతర్ధశ నడుస్తున్నది. ఇది 2014 దాకా వుంది. ఆ శని కూడా బాధకుడైన గురుని నక్షత్రంలో వున్నాడు. అయితే 2014 సెప్టెంబర్ దాకా మీరు మందులు వాడాలి. ఆ తరువాత తప్పకుండా తగ్గుముఖం పడుతుంది. నిరాశపడవద్దు. ఈ క్రింది పరిహారాలు పాటించడం చాలా అవసరం.

★ వాస్తు ప్రకారం ఈశాన్యం కట్ అయినా, క్రాస్‌గా వున్నా, వీధిశూల వున్నా లేదా ఈశాన్యంలో ఎంట్రెన్స్, ఎక్స్‌టెన్షన్, కామన్ వాల్ వున్నా మీకు పనికిరాదు. వెంటనే సరిచేయించండి. ఈశాన్యంలో వంటగది లేదా టాయిలెట్స్ వున్నా కూడా తప్పే. సరిచేసుకోండి.

★ చేతికి పుష్యరాగం, పచ్చ, నవరత్నాలు, ముత్యం వంటివి ధరించినట్లయితే వెంటనే తీసెయ్యండి.

★ శని, బుధ, గురు శ్లోకాలు పారాయణ చేయండి. 'క్రీం అచ్యుతానంద గోవిందా' అనే మంత్రాన్ని నిత్యం పఠించండి.

★ ప్రతి గురువారం ఏదైనా దేవాలయాన్ని సందర్శించండి.

★★★

నా కుమారుని పేరు చావలి వెంకట ఈశ్వర వరప్రసాద్. పూర్వాభాద్ర నక్షత్రం, 3వ పాదంలో జన్మించాడు. పుట్టినతేది: 29-11-1976. సమయం: రాత్రి 12.50 ని॥. ప్రస్తుతం ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. ముస్లిం అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. నా కుమారుని భవిష్యత్తు ఎలా వుంటుంది? మా విషయంలో మా కుమారుని ప్రవర్తన ముందుముందు ఎలా వుంటుంది తెలుపగలరు.

– చావలి లక్ష్మీనారాయణ

కుటుంబపరంగా 2018 వరకు కొన్ని ఇబ్బందులు వుంటాయి. మీ పట్ల మీ కుమారుని ప్రవర్తన రానురాను (2018 దాటాక) చక్కగా, మీరు ఆశించినట్లుగా వుంటుంది. ఈ క్రింది పరిహారాలు పాటిస్తే... అందరూ సుఖః సంతోషాలతో వుంటారు.

★ పగడం ధరించరాదు.

★ దక్షిణం, ఉత్తరం, తూర్పు దిక్కులు పనికిరావు

★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన

★ లగ్న రీత్యా కొంచెం కోపిష్టి, ఇతరుల మాటలు విని అవి తాను పాటించడానికి అంతగా ఇష్టం చూపించడు. అయినా మంచి మనస్సు. ఇతరులు త్వరగా అతన్ని అర్థం చేసుకోలేరు.

★★★

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................

పుట్టిన తేదీ : ............................

పుట్టిన సమయం : ......................

పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5,
జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com

మేడమ్! నా పుట్టిన తేది 15-9-1967. నేను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. మా ఇద్దరికి అభిప్రాయ బేధాలు రావడం వల్ల నా భార్య నన్ను విడిచి వెళ్ళింది. నాకు నా భార్యతో జీవించాలని ఉంది పరిహారాలు తెలియజేయండి.

– శ్రీధర్.యు, రాజమండ్రి

★ 2012 జూన్ నుండి అవకాశాలు హెచ్చుగా ఉన్నాయి.

★ అయితే మీరు మీ చేతికి ఎమరాల్డ్ గానీ, నీలం, పగడం వుంటే తీసెయ్యాలి.

★ ఉత్తరం, పడమర ముఖంగా అయితే అవకాశం చాలా చాలా తక్కువ

★ మీ చేతికి 2 క్యారెట్లు పైన ముత్యం ధరించాలి (సిల్వర్‌తో)

★ ప్రతి బుధ, శని వారాలలో తప్పక రామాలయంగానీ, నవగ్రహ దేవాలయంగానీ సందర్శిస్తే మంచిది

★ పైవన్నీ సక్రమంగా పాటించినట్లయితే మీ వైపు నుంచి చాల మంచిది

★ అన్నింటికన్న ప్రధానంగా ఆమె జాతకచక్ర పరిశీలన అవసరం

★ వ్యక్తిగత జాతక చక్ర ఇరువురివీ చూపించుకొని సంపూర్ణ పరిహారాలు పాటిస్తే చక్కని అన్యోన్య దాంపత్య అవకాశం ఉంది.

★★★

నా పుట్టిన తేది: 29-07-1986. మంగళవారం. నేను బి.టెక్ పూర్తి చేశాను. బ్యాంకులో ఉద్యోగం కోసం పరీక్షలు రాస్తున్నాను. నాకు బ్యాంకులో జాబ్ వస్తుందా? లేదా? తెలియజేయండి.

– రాగవల్లిక, వరంగల్

2012 జూన్ నుండి అవకాశాలున్నాయి. దానికి పాటించాల్సిన నియమాలు ...

★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన (సుబ్రహ్మణ్యస్వామి)

★ కుడిచేతి ఉంగరం వ్రేలికి కెంపు + పుష్యరాగం కలిపి 2 క్యారెట్లు పైన ధరించాలి.

★ ఇంటివాస్తు ప్రకారం దక్షిణం కాకుండా చూసుకోవాలి

★ శనికి జపం చేయించుకోవాలి.

- డా. ఉదుమ్పగండి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు